TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 117 | శుక్రవారం, ఆగస్టు 30, 2024 | కంప్లిమెంటరీ కాపీ | పేజీలు : 4

## హైడ్రా, నోటీసుల పేరిట వసూళ్లు చేస్తే..

# క్రిమినల్ చర్యలు

హైదరాబాద్: హైడ్రా పేరు చెప్పి కొందరు అధికారులు అవినీతికి పాల్పడుతున్నారంటూ వస్తున్న ఫిర్యాదులపై సిఎం రేవంత్ రెడ్డి స్పం దించారు. అలాంటి అధికారుల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. హైడ్రా పేరుతో నోటీసులు ఇచ్చి భయపెట్టి డబ్బులు వసూలు చే సే వారిపై ఫోకస్ పెట్టాలని ఎసి బి, విజిలెన్స్ అధికారులను సి ఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గతంలో ఇచ్చిన నోటీసులు, రెం డు, మూడేళ్ల క్రితం వచ్చిన ఫిర్యాదులను అడ్డం పెట్టుకొని కొన్ని ప్రాంతాల్లో రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై పెద్దఎత్తున ప్ర భుత్వానికి ఫిర్యాదులు వచ్చా యి. ఈ అంశంపై సిఎం తీవ్రం గా స్పందించారు. హైడ్రా పేరు తో, నోటీసుల పేరుతో డబ్బులు వసూలు చేసే అధికారుల వివరాలను సైతం ఇ వ్వాలని సిఎం సూచించారు. వారిపై కఠిన చర్యలు తప్పవని సిఎం హెచ్చరించారు. అతిక్రమించిన వారిపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందనీ, వారిపై కఠినంగానే వ్యవహరించనున్నట్టు తెలిసింది.



**అధికారులు వీరే**

చెరువుల్లో అక్రమంగా అనుమతులు మంజూరు చేసిన జీహెచ్‌ఎంసికి చెందిన ఓ డిప్యూటీ కమిషనర్, నిజాంపేట్ మునిసిపల్ కమిషనర్, బాచుపల్లి తహాశిల్దార్, చందానగర్ అసిస్టెంట్ సిటీ ప్లానర్, ఓ సర్వేయర్, ఓ ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పనిచేసిన అధికారి పేర్లు ఉన్నాయనేది హైడ్రా వర్గాల సమాచారం. నియమనిబంధనలను అతిక్రమించి చెరువుల్లో, నాలాలు, పార్కులు, ప్రభుత్వ భూముల్లో భవన నిర్మాణ అనుమతులు, ఎన్‌ఓసిలు, రెవెన్యూ స్కెచ్‌లు జారీచేసిన అధికారులపై కేసులు నమోదుకు హైడ్రా సన్నాహాలు చేస్తోంది. చందానగర్, గండిపేట్, నిజాంపేట్ ప్రాంతాల్లోని చెరువుల్లో భవనాలకు అనుమతులు, ఎన్‌ఓసిలు, రెవెన్యూ స్కెచ్‌లు జారీచేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్టు టాక్. ప్రస్తుతం కొన్ని చెరువుల ప్రాంతాల్లోని నిర్మాణాల విచారణ జరిపితే ఆరుగురు అధికారుల సంగతి బయటపడింది. మిగతా చెరువుల్లోని నిర్మాణాలను తనిఖీలు చేపట్టి, విచారణ జరిపితే ఎంతమంది భాగోతం బయటపడుతుందోనని హైడ్రా అధికారులు ముక్కున వేలేసుకుంటున్నారు.

**ప్లానింగ్ అధికారులే**

క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సైబరాబాద్ కమిషనర్‌కు హైడ్రా అందజేసిన జాబితాలో ప్లానింగ్ అధికారులే ముగ్గురున్నారనేది సమాచారం. ముఖ్యంగా చెరువుల్లోని భవన నిర్మాణ అనుమతులు మంజూరులో జీహెచ్‌ఎంసి, హెచ్‌ఎండిఏ, ఇరిగేషన్, రెవెన్యూ విభాగాలకు చెందిన పలువురు అధికారులు ఉన్నారని సమాచారం. నగర శివారు ప్రాంతాల్లోని నీటివనరుల పరిధిలో కట్టడాలకు అనుమతులు మంజూరు చేయడంలో, ఎన్‌ఓసిలు జారీ, రెవెన్యూస్కెచ్‌లు ఇచ్చిన వారిపై హైడ్రా ఫోకస్ పెట్టినట్టు తెలిసింది. మీర్‌పేట్, ఉప్పల్, జీడిమెట్ల, అమీన్‌పూర్, హయత్‌నగర్, అల్వాల్ వంటి ప్రాంతాల్లోని చెరువుల్లోకి వచ్చిన నిర్మాణాలపై హైడ్రా దృష్టిసారించినట్టు తెలిసింది. ఇక్కడ భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేశారా.? సంబంధిత అధికారులు నోటీసులు జారీచేశారా? ఎన్‌ఓసిలు ఉన్నాయా? ఎన్ని అంతస్థులకు అనుమతులు, ఎన్ని అంతస్థులు నిర్మించారనేది కూడా హైడ్రా పరిశీలిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో చాలా మంది అధికారులపై క్రిమినల్ కేసులు నమోదయ్యే అవకాశాలు లేకపోలేదని సైబరాబాద్ పోలీసు వర్గాలు వెల్లడిస్తున్నాయి.

## 'నేతన్నకు చేయూత'కు...

# రూ.90 కోట్లు

హైదరాబాద్: చేనేత కార్మికులలో పొదుపు భద్రతా భావాన్ని పెంపొందించుటకు ప్రవేశపెట్టిన నేతన్నకు చేయూత పథకానికి సంబంధించి గత ప్రభుత్వం బకాయి పెట్టిన నిధులతో పాటు ఎలాంటి బకాయిలు లేకుండా ముఖ్యమంత్రి చొరవతో ఏకమొత్తంగా రూ. 90 కోట్లను నేతన్నకు చేయూత కింద విడుదల చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మంత్రి గురువారం నాడు ఒక ప్రకటనలో నేతన్నల చేయూత నిధుల వివరాలను వెల్లడించారు. ఈ పథకం సెప్టెంబర్ 2021 నాడు మొదలై ఆగస్టు 2024 న ముగియనుందని, ఈ నిధుల విడుదల ద్వారా 36,133 మంది చేనేత కార్మికులు లబ్ధిపొందుతారని తెలిపారు. ఈ పథకంలో చేనేత కార్మికులు ,అనుబంధ కార్మికులు తమ నెలసరి వేతనంలో 8 శాతం వాటా జమచేసినట్లైతే ప్రభుత్వం తమ వాటాగా 16 శాతంను పొదుపుఖాతాలో జమచేయడం జరుగుతుందని, ఈ మొత్తాలను వడ్డీతో సహా 3 సంవత్సరాల గడువు కాలం పూర్తికాగానే లబ్ధిదారులకు చెల్లించడం జరుగుతుందని మంత్రి తెలిపారు . దీనివలన ఒక్కొక్క చేనేత కార్మికుల 3 సంవత్సరాల గడువు కాలం పూర్తికాగానే వడ్డీతో సహా సుమారుగా రూ. 60,000 నుండి 1,29,000 వరకు లబ్ధిపొందనున్నారని మంత్రి తెలపారు. గత ప్రభుత్వం నేతన్నలను పట్టించుకోకుండా బకాయిపెట్టి వారి నోట మట్టికొట్టిందని, కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పథకం ముగిసే సమయానికి ముందే గత ప్రభుత్వం పెట్టిన బకాయిలతో పాటు ఎలాంటి బకాయిలు లేకుండా నేతన్నలకు సామాజిక భద్రత కలిగించాలనే ఉద్దేశ్యంతో నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడు కట్టుబడి ఉందని చెప్పడానికి ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే అని మంత్రి పేర్కొన్నారు. చేనేత కార్మికులు పడే కష్టానికి ఎలాంటి నష్టం కలగకుండా వారికి సరైన ప్రతిఫలం అందేలా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.



# ఓటుకు నోటు కేసులో స్పెషల్ ప్రాసిక్యూటర్

హైదరాబాద్: ఓ టుకు నోటు కేసుపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ కేసు ట్రయల్‌ను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆయన దాఖలు చే సిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అయితే విచారణకు స్పెషల్ ప్రాసిక్యూటర్‌ను నియమిస్తున్నట్లు వెల్లడించింది. ఓటుకు నోటు కేసు ను విచారించే ఎసిబి ముఖ్యమంత్రి పరిధిలో ఉందని పి టిషనర్ (జగదీశ్ రెడ్డి) కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. జగదీశ్ రెడ్డి దాఖ లు చేసిన బదిలీ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సు ప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం విచారణను ముగించింది. ట్రయల్ జరి గే విషయంపై అనుమానాలు వ్య క్తం చేస్తున్నందున స్పెషల్ ప్రాసిక్యూటర్‌ని నియమిస్తామని ధర్మాసనం పేర్కొంది. 'మా న్యాయ వ్యవస్థపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. ప్రతి ఒక్కరి మనస్సులో విశ్వాసం ఉండేలా, మీకు అభ్యంతరం లేకుండా ప్రత్యేక ప్రాసిక్యూటర్‌ను నియమిస్తాం' అని జస్టిస్ గవాయ్ అన్నారు.

**పిటిషన్ కొట్టివేత..**

పిటిషన్‌ను కొట్టివేస్తున్నామని పిటిషన్‌పై విచారణను ముగిస్తున్నామని



త్రిసభ్య ధర్మాసనం ప్రకటించింది. కేవలం అపోహలతో విచారణ బదిలీ చేస్తే మన న్యాయవ్యవస్థపై నమ్మకం లేదన్నట్టే అవుతుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'మా న్యాయవ్యవస్థపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. ప్రతి ఒక్కరి మనస్సులో విశ్వాసం ఉండేలా, మీకు అభ్యంతరం లేకుండా ప్రత్యేక ప్రాసిక్యూటర్‌ను నియమిస్తాం' అని జస్టిస్ గవాయ్ తెలిపారు. తెలంగాణకు చెందిన తమ సహచరులను సంప్రదించి ప్రత్యేక ప్రాసిక్యూటర్‌ను నియమిస్తామని జస్టిస్ గవాయి వెల్లడించారు.

# ముస్లిం వివాహాలు, విడాకుల రిజిష్ట్రేషన్ బిల్లు ఆమోదించిన అస్సాం

గౌహతి: రాష్ట్రంలో ముస్లిం వివాహాలు, విడాకుల నమోదును తప్పనిసరి చేస్తూ అస్సాం అసెంబ్లీ గురువారం బిల్లును ఆమోదించింది. ముస్లిం యువతుల జీవన నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ ఈ సందర్భంగా అన్నారు. అస్సాం కంపల్సరీ రిజిస్ట్రేషన్ ఆఫ్ ముస్లిం మ్యారేజెస్ అండ్ డైవర్స్ బిల్లు 2024ను రెవెన్యూ , విపత్తు నిర్వహణ మంత్రి జోగెన్ మోహన్ మంగళవారం ప్రవేశపెట్టారు. అస్సాంలో ఈ కొత్త చట్టం అమల్లోకి రావడంతో బాల్య వివాహాల రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిషేధించబడతాయి. ప్రశ్నలకు సమాధానమిస్తూ, కాజీలు గతంలో జరిపిన వివాహాల రిజిస్ట్రేషన్లన్నీ చెల్లుబాటు అవుతాయని, కొత్తవి మాత్రమే చట్టం పరిధిలోకి వస్తాయని శర్మ స్పష్టం చేశారు. "ముస్లిం పర్సనల్ చట్టం ప్రకారం ఇస్లామిక్ ఆచారాల ప్రకారం జరిగే వివాహాలలో మేము అస్సలు జోక్యం చేసుకోవడం లేదు. ఇస్లాం నిషేధించిన వివాహాలను నమోదు చేయకూడదనేది మా ఏకైక షరతు" అని తెలిపారు.



# కెసిఆర్‌ను కలిసిన కవిత



హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్‌పై విడుదలైన బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత గురువారం తన తండ్రి, బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్‌ను ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కలిశారు. తన భర్త అనిల్, కుమారుడు ఆదిత్యతో ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు వెళ్లిన కవితకు, ఎర్రవల్లి గ్రామస్థులు మంగళహారతి పట్టి ఘనస్వాగతం పలికారు. అనంతరం కవిత తన తండ్రి కెసిఆర్ పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఐదు నెలల తర్వాత కుమార్తెను చూసి కెసిఆర్ భావోద్వేగానికి గురయ్యారు. బిడ్డను ఆప్యాయంగా అక్కున చేర్చుకుని ఆశీర్వదించారు. కవితను చూసి కెసిఆర్ ఆనందంతో ఉప్పొంగారు. కెసిఆర్ నివాసానికి కవిత వెళ్లడంతో అక్కడ సంతోషాలు వెల్లివిసిసాయి. తమ అధినేత సంతోషంలో భాగస్వామ్యులైన సిబ్బంది, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. కవిత రాక ఎర్రవెల్లిలోని కెసిఆర్ నివాసం కోలాహలంగా మారింది. తన తండ్రి కెసిఆర్‌ను ఆలింగనం చేసుకున్న ఫోటోను కవిత తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసారు. కవిత వెంట మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎంఎల్ఎ పాడి కౌశిక్‌రెడ్డి, పార్టీ నేతలు జీవన్‌రెడ్డి, ఇతర నేతలు ఉన్నారు.

# మేము యాడుండాలో మాకు అర్థమైతే లేదు సర్

- ఆక్రమణల పేరిట వికలాంగ దంపతుల ఇల్లు కూల్చివేత
- పదేళ్ల క్రితమే తన భార్యట భామిని పేరిట పట్టా ఇచ్చారన్న భర్త
- గూడు కూలిపోవడంతో ఎక్కడ ఉండాలో తెలియక ఉదయం నుంచి రోడ్లపైనే ఉన్న వికలాంగుల దంపతులు మరియు చిన్నారి
- మానవీయ కోణంలో అధికారులు స్పందించాలన్న ప్రజలు

**మహబూబ్ నగర్, ఆగస్టు 29 :** ఆక్రమణల కూల్చివేతలో అధికారులు ముందు వెనక చూసుకోకుండా ప్రదర్శించిన అత్యుత్సాహం ఓ వికలాంగ దంపతులను రోడ్డున పడేసింది. ఉన్న ఇల్లు కూలిపోవడంతో తమ చిన్నారితో ఆ వికలాంగ దంపతులు గురువారం నాడు ఉదయం నుంచి రాత్రి వరకు వారికి ఉన్న ట్రై స్కూటీ మీదనే అటు ఇటు తిరుగుతూ కాలం గడిపారు. ఉన్న తిండి గింజలు.. ఇతర వంటసామాగ్రి కూలిన ఇంటి శిథిలాల కిందనే ఉండడంతో ఉదయం నుంచి టిఫిన్ తిని రాత్రి వరకు అలాగే పస్తులతో ఉన్నామని వారు తెలిపారు. ఉదయం నుంచి రోడ్లపై ఉన్న తాము రాత్రి అయితే తమ బిడ్డతో ఎక్కడ ఉండాలో తెలియక వారు పడ్డ ఆవేదన వర్ణనాతీతం. ఈ బాధాకరమైన ఘటన గురువారం నాడు పాలమూరు పట్టణంలో చోటుచేసుకుంది. మహబూబ్నగర్ పట్టణంలోని 523 సర్వే నెంబర్ నందు ఆక్రమణలను అధికారులు తొలగించారు. గురువారం తెల్లవారుజామున మూడు గంటల నుంచి అక్రమంగా నిర్మించిన ఇళ్లను ఇతర కట్టడాలను జెసిబి లతో తొలగించారు. అధికారులు ముందుగా 523 సర్వే నెంబర్ లో ఉన్న వికలాంగుల కాలనీలో తమ పని మొదలుపెట్టారు. అయితే ఇక్కడే అధికారులు అప్రమత్తంగా మెలగకపోవడంతో గతంలో ప్రభుత్వం నుంచి పట్టాలు పొంది నానా అవస్థలు పడి ఇల్లు నిర్మించుకున్న వికలాంగుల ఇండ్లను జెసిబి లతో కూల్చివేశారు. కూల్చివేతలకు ముందు వారి దగ్గర పట్టాలు ఉన్నాయా లేదా అన్న విషయం అధికారులు ఖరారు చేసుకోకపోవడంతో ఈ సమస్య తలెత్తింది. ఈ కోవలోనే వికలాంగుల కాలనీలో మెగావత్ భోజ్య నాయక్ తన భార్య బామిని.. కట్టడాన్ని అధికారులు కూల్చివేశారు. భోజ్య నాయక్ సతీమణి భామిని కూడా వికలాంగురాలు కావడంతో పదేళ్ల కిందట అధికారులు ప్రభుత్వ ఎంటి స్థలాన్ని కేటాయించారు. ఇంటి పట్టా వచ్చిన తర్వాత తాను మరియు తన భార్యకు వచ్చే వికలాంగుల పెన్షన్ మరియు కొంత డబ్బులను జమ చేసి నిర్మించుకున్న కట్టడాన్ని అధికారులు ఎలాంటి నోటీసు లేకుండా కూల్చివేయడంతో తమ రోడ్డున పడ్డామని బోజ్యా నాయక్ అనేక ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డాకులలో చదువుతున్న తన కుమార్తెఅనారోగ్యానికి గురి కావడంతో ఆమెను ఇక్కడికి తీసుకువచ్చి ట్రీట్మెంట్ ఇప్పించి పంపించి ఇవాళ తెల్లవారుజామున పాలమూరుకు వచ్చేసరికి తన ఇల్లు కూలిపోయి ఉందని ఆయన రోదించారు. బొజ్జ నాయక్ మరియు ఆయన భార్య భామిని ఇద్దరు వికలాంగులు కావడం.... ఉన్న ఇల్లు కూలిపోవడంతో వారి పరిస్థితి ఏమిటని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎక్కడ ఉండాలో అధికారులు చూపించాలని ఈ వికలాంగుల దంపతులు అధికారులకు మొరపెట్టుకున్నారు.



తెలంగాణ క్యాపిటల్

# సానుభూతి లెక్క వర్కౌట్ అయినట్టేనా

**హైదరాబాద్:** రాజకీయ చాణక్యుడు కేసీఆర్. ఆయన ప్రతి అడుగులోనూ రాజకీయం ఉంటుంది. పబ్లిక్ లైఫ్ లోకి వచ్చిన తర్వాత కుటుంబ వ్యవహారాలు కూడా రాజకీయాలతో ముడిపడి ఉంటాయి. ఈ విషయం ఆయనకు బాగా తెలుసు. అందుకే కవిత కేసు, ఆమె అరెస్టు విషయంలో చాలా లో ప్రొఫైల్ పాటించారు కేసీఆర్. ఇప్పుడు కవిత అరెస్టు వరకూ గుంభనంగా ఉన్నారు. కనీసం ఒక్క సారి అంటే ఒక్క సారి కూడా ఆమెను పరామర్శించేందుకు ఢిల్లీ వెళ్లలేదు. అంతే కాదు.. ఆ కేసు గురించి ఎక్కడా పెద్దగా మాట్లాడలేదు కూడా. వీలైనంత వరకూ తన కుమార్తె జైల్లో ఉందన్న సంగతి తనకు తెలియన్నట్లుగా వ్యవహరించారు. ఒకటి రెండు సందర్భాల్లో పార్టీ అంతర్గత సమావేశఆల్లో మాత్రం తాను రగిలుతున్న అగ్నిపర్వతంలా ఉన్నానని చెప్పారు. నిజంగా ఆయన అలాగే ఉంటారని .. కానీ ఆవేశ పడకుండా..రాజకీయ వ్యూహాలు పన్నుతున్నారని అంటున్నారు. కవితపై లిక్కర్ కేసు ఖచ్చితంగా రాజకీయ ప్రేరేపితమని ప్రజల్లోకి వెళ్లేలా చేసేందుకు కేసీఆర్ పక్కా వ్యూహంతోనే కుమార్తె విషయంలో అంటీ ముట్టనట్లుగా వ్యవహరించారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కవిత ఎపిసోడ్ మొత్తం కేసీఆర్ సైలంట్ గా ఉండటానికి కారణం తన సమయం వచ్చే వరకు వేచి చూసే ధోరణి అవలంభించడమేనని అంటున్నారు. మీడియా అంతా కవితపై నెగిటీవ్ మాట్లాడుతున్నా... కేసీఆర్ ఒక్క మాట ఏం మాట్లాడలేదు. ఏం మాట్లాడినా అది ఆ కేసు విషయంలో మరింత విస్తృతమైన చర్చకు కారణం అవుతుంది. ఓ మీడియా సమావేశంలోనే కడిగిన ముత్యంలా తన కూతురు వస్తుందని కామెంట్ చేశారు.

ఆ తర్వాత కవిత కేసు విషయంలో ఎక్కడా మాట్లాడలేదు.ఐదున్నర నెలల పాటు కవిత జైల్లో ఉన్నారు. కానీ ఒక్క సారి కూడా పరామర్శించలేదు. తను వెళ్లడం వల్ల జాతీయ స్థాయిలో మీడియా నెగిటీవ్ గా ప్రొజెక్ట్ చేస్తుందని... ఈ కేసుకు ప్రాధాన్యత పెరుగుతుందన్న కారణంగా ఆగిపోయి ఉంటారని అంచనా వేస్తున్నారు. బీజేపీతో కలవడానికే కేసీఆర్ ఢిల్లీ వెళ్లారన్న ప్రచారం జరిగే ప్రమాదం ఉందని.. ఇలాంటి వాటికి అవకాశం ఇవ్వకుండా కేసీఆర్ వ్యూహాత్మకంగా ఢిల్లీ వెళ్లలేదని చెబుతున్నారు. లకేటీఆర్ మాత్రమే కాకుండా హరీశ్ రావును అక్కడి పంపి కేటీఆర్ కూడా బీజేపీతో చర్చలు అన్న ప్రచారం జరగకుండా హరీశ్ రావును తోడుగా పంపారని భావిస్తున్నారు. కవిత విడుదల తర్వాత అంతా కవిత మీద ఉన్న నెగిటీవ్ ప్రచారం వెనక్కు పోయేలా డిజైన్ చేశారు. నిన్న విడుదల అంతా మీడియాలో వచ్చేలా చూశారని ఇదంతా కేసీఆర్ వ్యూహమేనని అంటున్నారు. హైదరా?బాద్ ఎయిర్ పోర్టు నుంచి బయటకు రాగానే కవిత జై తెలంగాణ నినాదాలు చేశారు. ఇది కూడా రాజకీయ కేసులో బయటకు వచ్చారన్న అభిప్రాయాన్ని కల్పించడానికేనని భావిస్తున్నారు. తన కూతురు ఇమేజ్ పెరిగేలా ఎయిర్ పోర్టు నుండి భారీగా స్వాగత సత్కారాలను కేసీఆర్ ఏర్పాటు చేశారు. కవిత రాజకీయ భవిష్యత్తుకు ఉపయోగపడేలా బెయిల్ నుండి వచ్చిన కవిత కవరేజి మీడియాలో వచ్చేలా పక్కా ప్లానింగ్ తో వ్యవహరించారు. సాయింత్రం ఇంటి వద్ద కవితను కలవకుండా జాగ్రత్తలు. తాను వస్తే మీడియా అంతా కవితను వదిలి.. తనపో ఫోకస్ చేస్తారని కేసీఆర్ కు తెలుసు. అందుకే రాకుండా ఉన్నారు.గురువారం ఫాం హౌస్ లో కలవడం మరో రోజు మీడియాలో ప్రముఖ వార్త అవుతుందని కవిత తప్ప ఎక్కడా ఈ విషయంలో కేటీఆర్, హరీశ్ రావు లు మాట్లాడకుండా జాగ్రత్తలు తీసుకోవడం వ్యూహంలో భాగమే. తాను మాట్లాడకుండా కవిత తోనే మాట్లాడించడం ఇమేజ్ ను క్రియేట్ చేయడంలో భాగమని అంటున్నారు. మొత్తగా కేసీఆర్ కవిత జైలు జీవితం పునాదులుగా మంచి రాజకీయ జీవితాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు వేసినట్లుగా అర్థం చేసుకోవచ్చంటున్నారు.

# బీఆర్ఎస్ కు కర్ణాటక అస్త్రం

**హైదరాబాద్:** తెలంగాణలో సర్కార్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్? అధికారంలోకి వచ్చిన నుంచి ప్రతిపక్షం బీఆర్ఎస్ పై పైచేయి సాధిస్తూ వస్తోంది. గత ప్రభుత్వ నిర్ణయాలను సమీక్షిస్తూ బీఆర్ఎస్‌పై మాటల దాడి చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ ఒప్పందాలపై విచారణ కమిషన్ నియమించి బీఆర్ఎస్ పెద్దలను టార్గెట్ చేసింది. అప్పుల అంశంతో మొదలుకొని ప్రతి విషయంలో గత ప్రభుత్వ చర్యలను తప్పుపడుతూ సీఎం రేవంత్ రెడ్డి చెడుగుడు ఆడుతున్నారు. తాజాగా హైడ్రా అంశాన్ని బేస్ చేసుకొని మరింతగా విమర్శల దాడి చేస్తోంది కాంగ్రెస్. సీఎం రేవంత్ అటాక్‌తో బీఆర్ఎస్ శిబిరం మొత్తం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. అయితే అనుకోని వరంలా కర్ణాటకలో వాల్మీకి కుంభకోణం వెలుగుచూడటంతో బీఆర్ఎస్‌కు కొత్త అస్త్రం దొరికినట్లైంది. ఈ అస్త్రంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రివర్స్ అటాక్ మొదలుపెట్టింది గులాబీదళం.తెలంగాణలో అధికారంలోకి రాక ముందు.. ఇక్కడ పార్టీకి రోల్ మోడల్ కర్ణాటక కాంగ్రెస్ అంటూ విస్తృత ప్రచారం చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఇక్కడ పార్టీకి మంచి జోష్ వచ్చింది. ఇప్పుడు తాజాగా సేమ్ టు సేమ్ కర్ణాటక వ్యవహారం.. తెలంగాణ కాంగ్రెస్ మెడకు చుట్టుకుంటుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కర్ణాటకలో వాల్మీకి కుంభకోణం వెలుగులోకి రావడం? ఆ పథకం లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు చోటు చేసుకున్నాయనే ఆరోపణతో సిట్ దర్యాప్తు చేస్తోంది. దీంతో కర్ణాటక ప్రభుత్వం 12 మంది అధికారులపై వేటు వేసింది.సంబంధిత మంత్రి కూడా రాజీనామా చేశారు. ఇదంతా బాగానే ఉన్నా.. సిట్ దర్యాప్తులో హైదరాబాద్ లింక్ లు బయటపడటమే స్థానిక నేతలకు ఇబ్బందికరంగా మారింది. పలు ఐటీ కంపెనీలతోపాటు స్థానిక కాంగ్రెస్ నేతల కంపెనీలకు డబ్బులు మళ్లించినట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో బీఆర్ఎస్ కర్ణాటక స్కాంను అందిపుచ్చుకుని ప్రభుత్వంపై అటాక్ చేస్తోంది. ఎన్నికల ముందు కర్ణాటక నుంచి తప్పుడు ధ్రువపత్రాలతో డబ్బును హైదరాబాద్ తరలించారని ఆరోపిస్తూ కాకపుట్టిస్తున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.వాల్మీకి స్కామ్ వ్యవహారం రోజురోజుకు ముదురుతుండటంతో అటు కర్ణాటక, ఇటు తెలంగాణ కాంగ్రెస్ నేతలకు కష్టాలు ఎక్కువవుతున్నాయంటున్నారు. ఈ వ్యవహారంలో ఈడీ రంగంలోకి దిగితే.. కొందరు ముఖ్య నేతలు అరెస్ట్ అయ్యే అవకాశం ఉందన్న ప్రచారం రాజకీయంగా ఆసక్తిరేపుతోంది. ఈ పరిణామాలు మునుముందు కాంగ్రెస్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందనే చర్చ హీట్ పుట్టిస్తోంది. అధికారంలోకి రావడానికి ఉపయోగపడిన కర్ణాటక కాంగ్రెస్.. ఇప్పుడు అదే స్థాయిలో ఇబ్బందులకు గురి చేయడమే స్థానిక నేతలకు మింగుడు పడటం లేదని చెబుతున్నారు.

# కాంగ్రెస్‌లో నామినేటెడ్ చిచ్చు

**నల్గొండ:** ఉమ్మడి నల్లగొండ కాంగ్రెస్ పార్టీలో హేమా హేమిలైన జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్, దామోదర్ రెడ్డిలు రాష్ట్ర కాంగ్రెస్ కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే ఎవరికి వారే సొంత గ్రూపులతో కొనసాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో సీనియర్లైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రులుగా కొనసాగుతున్నారు. రాజకీయ ఉద్దండులు ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ లో ఓ పదవి చిచ్చు పెట్టింది.నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి రాష్ట్ర మంత్రి కావాలనే చిరకాల వాంఛ.. కలగానే మిగిలిపోయింది. తన కలను తనయుడు అమిత్ రెడ్డితో సాకారం చేసుకోవాలని గుత్తా ప్రయత్నించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి తనయుడి పొలిటికల్ ఎంట్రీకి గుత్తా సుఖేందర్ రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో తనయుడు అమిత్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు కోసం గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి పార్లమెంట్ ఎన్నికలవేళ కాంగ్రెస్ కండువా కప్పించారు. సీఎం రేవంత్ తో గుత్తా సుఖేందర్ రెడ్డి కుటుంబానికి దగ్గరి బంధుత్వం ఉంది.బీఆర్ఎస్ నుంచి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డిలకు రేవంత్ సర్కార్ కీలక పదవులు కట్టబెట్టింది. పోచారంను ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడిగా, గుత్తా అమిత్ రెడ్డిని రాష్ట్ర డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం రేవంత్ కుటుంబంతో ఉన్న బంధుత్వం వల్లే అమిత్ రెడ్డికి కార్పొరేషన్ పదవి వరించిందని పార్టీలో టాక్. అమిత్ రెడ్డికి కార్పొరేషన్ చైర్మన్ పదవికి నామినేట్ చేయడం ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ లో కలకలం రేపుతోంది. ఉమ్మడి నల్గొండ నుంచి ఇప్పటికే పటేల్ రమేష్ రెడ్డి, బండ్రు శోభారాణి, నాగరి ప్రీతం, పాల్వాయి రజనీకుమారిలకు కార్పొరేషన్ పదవులు దక్కాయి.ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ఇంకా చాలామంది ఆశావాహులు ఉన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కూడా కీలకమైన కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఆశిస్తున్నారట. మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. తన అనుచరుడు గుమ్మల మోహన్ రెడ్డికి రాష్ట్రస్థాయి పదవి కోసం ప్రయత్నిస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న శంకర్ నాయక్ కార్పొరేషన్ పదవిని ఆశిస్తున్నారు. అద్దంకి దయాకర్, పున్న కైలాస్ నేత ఆశావాహులుగా ఉన్నారు. దీనికి తోడు కేబినెట్ బెర్త్ కోసం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కూడా ప్రయత్నిస్తున్నారు.కాంగ్రెస్ లో చాలా కాలం నుంచి పనిచేస్తున్న సీనియర్లను కాదని గుత్తా అమిత్.. కీలక పదవి ఇవ్వడంపై ఉమ్మడి జిల్లా సీనియర్ నేతలు గుర్రుగా ఉన్నారట. పార్టీలో కొత్తగా వచ్చిన వారికే పదవులు కట్టబెడితే.. కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న నేతల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారట. పోచారం శ్రీనివాస్ రెడ్డి, గుత్తా అమిత్ కు కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇవ్వడంపై పార్టీ అధిష్టానం వద్ద ఓ సీనియర్ నేత తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారట. పార్టీలో కొత్తగా వచ్చిన వారికి పదవులు ఇస్తే పార్టీ క్యాడర్ కు తప్పుడు సంకేతాలు వెళ్తాయని నిరసన వ్యక్తం చేశారట.రాజకీయ భవిష్యత్తు కోసం తనయుడిని గులాబీ దళం నుంచి కాంగ్రెస్ గూటికి చేర్చినా.. గులాబీ పార్టీలో మాదిరిగానే ఇక్కడ కూడా తనయుడి రాజకీయ భవిష్యత్తుకు అడ్డంకులు తప్పడం లేదట. అయితే తాను ఒకటి తలచితే.. మరొకటి జరిగిందట. ఇప్పుడేం చేయాలో గుత్తా సుఖేందర్ రెడ్డికి పాలు పోవడం లేదట. ఈ నేపథ్యంలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డిలకు రేవంత్ సర్కార్ కట్టబెట్టిన కీలక పదవులపై రాష్ట్ర కాంగ్రెస్ నేతలు కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో బ్రేక్ పడిందట.

## మెట్రో పార్కింగ్ ఫీజులపై ఏఐవైఎఫ్ నిరసన

**హైదరాబాద్:** మెట్రో రైల్ ప్రయాణికుల నుండి పార్కింగ్ చార్జీలు వసూళ్ళను మెట్రో సంస్థ, ఎల్ అండ్ టి సంస్థలు శాశ్వతంగా ఉపసంహరించుకోవాలని డైమండ్ చేస్తూ ఏఐవైఎఫ్ డిమాండ్ చేసింది. ఏఐవైఎఫ్ యువజన సంఘాల ఆధ్వర్యంలో నాగోల్ మెట్రో స్టేషన్ పార్కింగ్ వద్ద ప్రయాణికులతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్రో ప్రయాణికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత మెట్రో సంస్థదే అన్నారు. ప్రభుత్వ భూములను ఉచితంగా తీసుకుని, వాటిలో ఎటువంటి కనీస వసతులు కల్పించకుండా, ప్రయాణికులు వాహనాలు నిలిపితే పార్కింగ్ చార్జీల పేరుతో దండుకోవడం సరికాదన్నారు. ప్రయాణికుడు అప్పటికే మెట్రో ట్రైన్ కి వందల రూపాయలు చార్జీలు చెల్లిస్తున్నారని, మళ్లీ పార్కింగ్ పేరుతో వసూలు చేయడం, ప్రయాణికులకు అధిక భారం పడుతుందన్నారు. తక్షణమే నాగోల్, మియాపూర్, మిగతా అన్ని స్టేషన్లలో ఉచిత పార్కింగ్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే యువజన సంఘాలు ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. సంతకాల సేకరణ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ , పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్ లు తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ వర్సెస్ డిప్యూటీ మేయర్

**కరీంనగర్:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ వై.సునీల్ రావు అమెరికా పర్యటన రాజకీయ దుమారం రేపింది. గడువులోగానే నగరానికి చేరేందుకు మేయర్ సిద్ధమవడంతో సమస్య టీ కప్పులో తుఫానులా మారిందని అందరూ భావించగా అనూహ్యంగా వివాదం ముదిరి బీఆర్ఎస్ పార్టీలో చిచ్చు రేపుతోంది. ఇంతకాలం చాప కింద నీరులా మేయర్, డిప్యూటీ మేయర్ మధ్యన కొనసాగిన ప్రచ్ఛన్న యుద్ధం ఒక్కసారిగా రచ్చకెక్కింది. కేవలం మేయర్ పర్యటన గురించే కాకుండా గడిచిన నాలుగున్నర ఏళ్ళ కాలంలో జరిగిన పరిణామాలన్నీ డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపరాణి హరిశంకర్ దంపతులు ఏకరువు పెట్టడం రానున్న కాలంలో బీఆర్ఎస్ లో మరింత దుమారం చెలరేగక తప్పదనే సంకేతాలనిస్తోంది.ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు సన్నిహితంగా ఉండే మేయర్, డిప్యూటీ మేయర్ మధ్యనే వివాదం చోటు చేసుకోవడంతో ఈ వ్యవహారంలో జోక్యం చేసుకునేందుకు ఇతర ముఖ్య నేతలెవరూ కూడా ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది.నెల రోజుల పర్యటన కోసం అమెరికా వెళ్ళిన మేయర్ సునీల్ రావు రాజకీయ విమర్శల నేపథ్యంలో 15 రోజుల్లోనే తిరుగు ప్రయాణం అవుతున్నారు. మేయర్ అమెరికా వెళ్ళే విషయాన్ని ముందుగా ఎవరికి చెప్పకపోవడంతో పాటు ఇన్ చార్జి బాధ్యతలు అప్పగించకపోవడాన్ని అవమానంగా భావించిన డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపారాణి హరిశంకర్ పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకువెళ్ళారు. అందుబాటులో లేని మేయర్ పై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. కలెక్టర్ నోటీసుతో స్పందించిన మేయర్ గడువులోగానే కరీంనగర్ లో అందుబాటులో ఉంటానని తేల్చి చెప్పారు. అయితే అనూహ్యంగా ఈ మొత్తం వ్యవహారం వెనుక జరిగిన తీరు పట్ల మనస్తాపానికి గురైన డిప్యూటీ మేయర్ స్వరూపారాణి నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్లా హరిశంకర్ మేయర్ సునీల్ రావుపై తీవ్ర స్థాయిలో విమర్శలు, ఆరోపణలు గుప్పించారు. ఇకపై తగ్గేదే లేదని అల్టిమేటం ఇచ్చారు. పార్టీ నాయకత్వం, ఎమ్మెల్యే, మాజీ ఎంపీ అనుమతితోనే మీడియా ముందుకు వచ్చామంటూ స్పష్టత ఇచ్చిన చల్లా దంపతులు మేయర్ టార్గెట్ గా పలు విమర్శలు గుప్పించారు. కేవలం గంటల వ్యవధిలోనే అమెరికా నుంచి మేయర్ సునీల్ రావు దీనిపై స్పందించారు. డిప్యూటీ మేయర్, నగర పార్టీ అధ్యక్షుడి హోదాలో మీడియా ముందుకు వచ్చిన చల్లా దంపతులపై పలు విమర్శలు చేశారు. ఇరువురు ప్రజాప్రతినిధుల మధ్య సాగిన సవాళ్ళు?. ప్రతిసవాళ్ళ నేపథ్యంలో కరీంనగర్ మున్సిపల్ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. దశాబ్దకాలం తర్వాత బీఆర్ఎస్ అధికారం కోల్పోయి గడ్డు పరిస్థితుల్లో ఉన్న సమయంలో ఇద్దరు కీలక ప్రజాప్రతినిధులు రచ్చకెక్కిన వైనం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీ యాంశంగా మారింది. ఇరువురి మధ్య సమన్వయం కుదర్చాల్సిన స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కవితకు బెయిల్ లభించే అంశంపై ఢిల్లీలో ఉండిపోయిన నేపథ్యంలో చోటుచేసుకున్న ఈ పరిణామాలు చిలికి చిలికి గాలివానలా ఎటు దారి తీస్తాయోనని పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నారు.బిసి మహిళను కావడంతోనే మేయర్ తనపై వివక్షత చూపుతున్నాడని డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపరాణి ఆరోపించారు. ఒకే పార్టీకి చెందిన వాళ్ళమైనప్పటికి ఏ సమాచారం ఇవ్వకుండా ఒంటెద్దు పోకడతో మేయర్ వ్యవహరించారని విమర్శించారు. ఇన్ చార్జి బాధ్యతలు అప్పగించకుండా అమెరికా వెళ్ళాడని తెలిపారు. మేయర్ తీరుపై అనుమానాలున్నాయని.. గత 55 నెలలుగా మున్సిపల్ కార్పొరేషన్ లో జరిగిన పనులపై దృష్టి సారించి మేయర్ బండారం బయటపెడుతామని స్పష్టం చేశారు.మేయర్ తీరుపై బిఆర్ఎస్ అదిష్టానంకు పిర్యాదు చేశామని బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్ తెలిపారు. స్మార్ట్ సిటీ కి మాజీ ఎంపీ వినోద్ కుమార్ నిదులు తీసుకువస్తే తాజా ఎంపీ బండి సంజయ్ ని మేయర్ పొగిడారని గుర్తు చేశారు. పార్టీ మారే ఉద్దేశంతోనే స్వపక్షానికి చెందిన డిప్యూటీ మేయర్ తోపాటు కార్పోరేటర్ లను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మేయర్ తీరుపై బిఆర్ఎస్ అదిష్టానం దృష్టి పెట్టిందన్నారు. త్వరలోనే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.మూడు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో ఏనాడూ పదవుల వెనుక పరుగెత్తలేదని.. ప్రజల మధ్యన ఉండి పని చేశానని మేయర్ సునీల్ రావు స్పష్టం చేశారు. అమెరికా నుంచి ఒక వీడియో ప్రకటన చేస్తూ చల్లా హరిశంకర్ దంపతులపై విరుచుకుపడ్డారు. చల్లా దంపతుల్లాగా వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడలేదని తేల్చిచెప్పారు. కేవలం పదవీకాంక్ష కోసం డిప్యూటీ మేయర్ పదవిని అడ్డం పెట్టుకొని దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న చల్లా దంపతులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ను కోరుతున్నానని తెలిపారు.

# హైడ్రాకు ఫుల్ డిమాండ్




**హైదరాబాద్:** హైడ్రా.. ఎక్కడ చూసినా ఈ పేరు మార్మోగుతోంది. ప్రభుత్వ ఆస్తులు, చెరువుల రక్షణకు హైడ్రా తీసుకుంటున్న చర్యలు అక్రమార్కులకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. స్వపక్షం, విపక్షం అనే తేడా లేకుండా బుల్డోజర్లతో దూసుకెళ్తోంది. చెరువుల పక్కనే ఉన్న నిర్మాణాలను కూల్చివేస్తోంది. వరుస కూల్చివేతలు జరుగుతుండటంతో కబ్జాలకు గురైన చెరువులు, నాలాలు, పార్కులపై రోజూ హైడ్రాకు కనీసం 60 నుంచి 70 వరకు ఫిర్యాదులు అందుతున్నాయి. వాటన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలిస్తున్న హైడ్రా, ఆక్రమణలను బట్టి చర్యలకు సిద్ధమవుతోంది.అక్రమ కట్టడాలపై వరుస ఫిర్యాదుల నేపథ్యంలో త్వరలోనే హైడ్రా చట్టం తీసుకొస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రా పోలీస్ స్టేషన్స్ ఏర్పాటు చేసిన తర్వాత ప్రజలు నేరుగా అక్కడికి వచ్చి ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై హైడ్రా పోలీస్ స్టేషన్ చర్యలు తీసుకుంటుందని, ఇప్పటివరకు జరిగిన విచారణలో కొంతమంది అవినీతి అధికారులను గుర్తించినట్టు చెప్పారు. వారిపై త్వరలోనే కేసులు నమోదు చేసి విచారణ చేస్తామని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఉన్న చెరువులను కాపాడడమే లక్ష్యంగా పెట్టుకుంది హైడ్రా.చెరువులు, కుంటల వద్ద కూల్చివేతలకు కొన్నిచోట్ల ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వం సహకరించినా, పరిస్థితులు అనుకూలించడం లేదు. ఆక్రమణలలో పాఠశాలలు, కళాశాలలు వెలిశాయి. వాటి కూల్చివేతలపై వేచి చూడాలని హైడ్రా భావిస్తోంది. అకడమిక్ ఇయర్ మొదలు కావడం ఇప్పటికే ఆ బిల్డింగుల్లో చదువుతున్న వందల మంది స్టూడెంట్స్‌కి ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో నోటీసులు జారీ చేసి కొంత సమయం ఇవ్వాలని చూస్తోంది. ఇప్పటికే ఈ అంశంపై రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.మల్లారెడ్డి అల్లుడు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి బిగ్ షాక్ తగిలింది. ఆయనకు చెందిన కళాశాలకు మరోసారి నోటీసులు జారీ చేశారు రెవెన్యూ అధికారులు. ఆయనకు చెందిన దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ఐటీ, ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కాలేజీలకు నోటీసులు పంపించారు. చిన్నదామర చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని సర్వే నంబర్ 489లో ఒక ఎకరాలో కళాశాల భవనాలు నిర్మించారు. 485, 488, 484 సర్వేలలో రెండు ఎకరాల్లోని షెడ్ల నిర్మాణాలు చేపట్టారు. 492 ,489 లలో మూడు ఎకరాల్లో పార్కింగ్‌కి స్థలాలు కేటాయించారు. కాలేజీ రోడ్స్‌కి 2.24 ఎకరాలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని, దీనిపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు అధికారులు.హైడ్రా మాదిరి నిజామాబాద్‌కి నిడ్రా కావాలని అడుగుతున్నారు అక్కడి స్థానికులు. నగర వ్యాప్తంగా ఈ మాట బలంగా వినిపిస్తోంది. కబ్జా కోరల్లో చిక్కుకున్న రామ్మూర్తి చెరువును సందర్శించిన అర్సపల్లి గ్రామ కమిటీ ప్రతినిధులు, హైడ్రా తరహాలో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలంటూ ధర్నా చేశారు. కబ్జాల నుంచి చెరువును కాపాడాలంటూ నినాదాలు చేశారు. రామ్మూర్తి చెరువు విస్తీర్ణం 30 ఎకరాలు. ప్రస్తుతం మిగిలింది 12 ఎకరాలు మాత్రమే. బోధన్ రోడ్డును ఆనుకుని ఉన్న చెరువు కట్ట బఫర్ జోన్ స్థలంలో ఆక్రమణలు వెలిశాయి. దిగువన 7 ఎకరాల్లో ఉన్న గాడి కుంట చెరువు కూడా కబ్జా అయింది. చెరువుల అక్రమణలు తొలగించాలంటూ త్వరలోనే చలో కలెక్టరేట్ చేపడతామని అర్సపల్లి గ్రామ కమిటీ తెలిపింది. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ కలుస్తామని స్పష్టం చేసింది.



## సంపాదకీయం

శుక్రవారం, ఆగస్టు 30, 2024

# యూపీఎస్, కొత్త సీసాలో పాత సారా...

దాదాపు 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సామాజిక, ఆర్థిక భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ కొత్త సీసాలో పాత సారాలా ఉంది. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌కు రూపాంతరమే ఈ యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యూపీఎస్). 2004కు పూర్వం నియమితులైన ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీం(ఓపీఎస్) ఉండేది. పాలకులు ఉద్యోగుల సంక్షేమాన్ని పక్కనబెట్టి అమలులో ఉన్న పాత పెన్షన్ స్కీంకు బదులు కొత్త పెన్షన్ స్కీమ్ తీసుకువచ్చారు. ఈ ఓపీఎస్, సీపీఎస్, యూపీఎస్ వల్ల ఉద్యోగులకు ఎంత మేరకు మేలు జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఓల్డ్ పెన్షన్ పథకం కింద ఉద్యోగులకి సామాజిక ఆర్థిక భద్రత లభించేది. పాత పెన్షన్ పరిధిలోని ఉద్యోగికి రిటైర్మెంట్ సమయంలో 50% పెన్షన్, ఒకవేళ ఉద్యోగి మరణిస్తే కుటుంబసభ్యులకి 30% ఫ్యామిలీ పెన్షన్, నిర్ణీత గ్రాట్యుటీ, కమ్యూటేషన్ వంటి అదనపు సౌకర్యాలు ఉండేవి. 2004లో ఎన్డీయే ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ స్కీమ్ ప్రవేశ పెట్టింది. 2004 జనవరి 1 తర్వాత నియమితులైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్‌ను వర్తింపజేస్తూ అప్పటి భారత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కొత్త పించన్ పథకాన్ని దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అన్వయించుకొని వారి ఉద్యోగులకు అమలు చేయడం ప్రారంభించాయి. సీపీఎస్ ఉద్యోగి తన బేసిక్ పే (మూలవేతనం) డీఏ (కరువు భత్యం)లో కలిపి 10% మ్యాచింగ్ గ్రాంట్‌గా, ప్రభుత్వం నుంచి మరో 10,% సొమ్మును నేషనల్ పెన్షన్స్ స్కీం ట్రస్ట్‌లో జమ చేస్తారు. ఉద్యోగికి కేటాయించిన పర్మనెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నెంబర్లో (ప్రాన్) ఈ మొత్తం సొమ్ము జమ అవుతుంది. ఉద్యోగి పదవీ విరమణ పొందే వరకు జమైన మొత్తం సొమ్ము నుండి 60% డబ్బును మాత్రమే ఉద్యోగికి నగదుగా చెల్లిస్తారు. మిగతా 40% డబ్బును భారతీయ స్టాక్ మార్కెట్లో పెట్టుబడిగా పెడతారు. దానిపై వచ్చే లాభాన్ని నెలవారి పెన్షన్ కింద రిటైర్డ్ ఉద్యోగికి చెల్లిస్తారు. సీపీఎస్ ఉద్యోగి సొమ్మును తీవ్ర ఒడిదుడుకులతో కూడిన స్టాక్ మార్కెట్లో పెట్టుబడిగా పెట్టడం వల్ల ఉద్యోగి సొమ్ముకి ఆర్థిక భద్రత లోపిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులుగా వారి జీవితాంతం ప్రజలకు సేవ చేసి పదవీ విరమణ పొందిన అనంతరం ఉద్యోగుల కుటుంబాల కనీస అవసరాలకి సరిపోయే డబ్బులు పెన్షన్ రూపకంగా అందకపోవడం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఉద్యోగుల కుటుంబాలు సామాజిక ఆర్థిక భద్రత కరువై వీధుల్లో పడ్డాయి. ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలకి సీపీఎస్ గుదిబండగా మారింది. నూతన పెన్షన్ విధానాన్ని రూపొందించి అమలు చేసుకున్నప్పటి నుండి దేశవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు పోరాటాలు ప్రారంభించాయి. ఉద్యోగుల ఆకాంక్షలను గుర్తించిన కొన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో సీపీఎస్ రద్దు అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి ఎన్నికల్లో విజయం సాధించాక రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, జార?ండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, రాష్ట్రాల్లోని బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించడం ప్రారంభించాయి. దీనివల్ల మిగతా రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెరగడం, కేంద్ర ప్రభుత్వంపై కూడా ఒత్తిడి పెరిగింది. దీంతో గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేయడం సాధ్యం కాదని, దాని స్థానంలో ఉద్యోగుల సంక్షేమం కోసం మేలైన పథకాన్ని తీసుకొస్తామని పార్లమెంట్లో ప్రక టించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి టీవీ సోమనాథన్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది. సుదీర్ఘ సమీక్షల అనంతరం ఎన్‌పీఎస్‌లో చేయాల్సిన మార్పులపై యుపీఎస్‌ను సూచిస్తూ కేంద్ర ప్రభుత్వానికి సోమనాథన్ కమిటీ సిఫారసు చేసింది. ఇటీవల కేంద్ర క్యాబినెట్ యూనిఫైడ్ పెన్షన్ స్కీంను ఆమోదిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ యూపీఎస్ 2025 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. యూపీఎస్‌లో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా చేరితే అదనపు భారాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు భరించాల్సి ఉంటుంది. ఉద్యోగి పదవీ విరమణకు ముందు 12 నెలల్లో అందుకున్న మూలవేతన సగటులో 50% పెన్షన్ అందుతుంది. ఈ పెన్షన్‌కు కనీస సర్వీసు 25 ఏళ్లు ఉండాలి. పెన్షన్‌దారుడు మరణించాక వారి భాగస్వామికి 60% పెన్షన్ అందే అవకాశం ఉంది. ఉద్యోగికి అందించే కనీస పెన్షన్ 10000కు అర్హత సాధించాలంటే కనీస సర్వీస్ పది ఏండ్లు ఉండాలి. యుపీఎస్‌లో ప్రభుత్వ వాటా 14.5% నుంచి 18% పెరుగుతుంది. పాత పింఛను పథకంతో పోల్చుకుంటే ఈ యూపీఎస్‌లో ఎంప్లాయ్ కంట్రిబ్యూషన్ అదనంగా ఉంది. సొమ్ము షేర్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడం వల్ల భద్రత లేదు, పెన్షన్‌పై పీఆర్సీ అమలు లేకపోవడం భవిష్యత్‌లో ఉద్యోగికి వచ్చే పెన్షన్‌లో పెరుగుదల ఉండదు. ఉద్యోగుల సొమ్ము స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టి మ్యూచువల్ ఫండ్‌ల ద్వారా కార్పొరేట్లకు లాభార్జన చేకూరేలా చేస్తూ ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు నూతన ఒరవడిలో ఉద్యోగులు పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉంది. ఓపీఎస్ ద్వారా మాత్రమే ఉద్యోగులకు సామాజిక ఆర్థిక భద్రత కలుగుతుంది.

# ఉద్యోగులు ఎల్లప్పుడూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉండేందుకు వ్యాయామం ,క్రీడలలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పిలుపునిచ్చారు





హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఉద్యోగులకు నిర్వహించిన క్రీడా కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక ఆరోగ్యం అవసరమని, ఇందుకుగాను ప్రతిరోజు వ్యాయామం చేయాలని,క్రీడల్లో పాల్గొనాలని, అలాగే నెలలో కనీసం ఒక్కసారైనా క్రీడల ద్వారా చైతన్యం పొందాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకోసం వ్యాయామం చేయడం, నడకను ఆటలవారు చేసుకోవాలని వీటిని ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని చెప్పారు. కనీసం నెలకు ఒకసారైనా ఇలాంటి ఆటల పోటీలు నిర్వహించాలని, ముఖ్యంగా ప్రతిరోజు బ్యాడ్మింటన్ , టెన్నిస్ వంటి ఆటల లో పాల్గొనాలని, అప్పుడే మానసికంగా, శారీరకంగా సామర్థ్యాన్ని కలిగి ఉంటారని అన్నారు. వీటితో పాటు, సాంప్రదాయ ఆటలు, మ్యూజికల్ చైర్ వంటి వాటిని పట్ల ఆసక్తి పెంచుకోవడమే కాకుండా, వాటిలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారందరి చేత జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, డి ఆర్ డి ఓ నరసింహులు, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ జ్ఞాపికలను బహుకరించారు జారీ చేసిన వారు సహాయ సంచాలకులు, సమాచార శాఖ ,మహబూబ్ నగర్‌లి

# వివిధ వార్డులో పలువురిని పరామర్శించిన : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి









**వనపర్తి ఆగస్టు 29**

వనపర్తి పట్టణములో 23 వ వార్డుకు చెందిన పౌల్ట్రీ ఫార్మ్ అధినేత కె.మురళీధర్ రెడ్డి సతీమణి కె.లలితమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఆమెను పరామర్శించి కుమారుడు పవన్ కుమార్ రెడ్డికి ధైర్యం చెప్పారు.పాతకోట జయరెడ్డ కుమారుడు జయచంద్ర రెడ్డి ఇటీవల మరణించినారు.వారి ఇంటికి వెళ్లి ఆయన సతీమణి మంజులను ఓదార్చి ధైర్యంగా ఉండాలి అని అన్నారు.పాంరెడ్డి పల్లి యువకులకు నివాళులు అర్పించిన మాజీ మంత్రి నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన బోయ.చందు,బోయ.అశోక్ కి గౌరవ నిరంజన్ రెడ్డి నివాళులు అర్పించిన వారి తల్లితండ్రులు కావాలి. వెంకటయ్య,శ్రీపురం.వెంకటస్వామి ను పరామర్శించిన ధైర్యం చెప్పారు.అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి,ఎం.డి గౌస్, వహీద్ చిట్యాల.రాము, నందిమల్ల. సుబ్బు,రామస్వామి,తోట.శ్రీను పాంరెడ్డి పల్లి నాయకులు మన్నెపు రెడ్డి,నాగేంద్ర రావు,వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# ప్రగతి పదంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కొండనాగుల1598 మంది రైతులకు 10 కోట్ల రుణమాఫీ రుణమాఫీ పొందిన వెయ్యి మంది రైతులకు7 కోట్లు రుణాలు ఇచ్చాం సీఈవో రాజ వర్ధన్ రెడ్డి

**అచ్చంపేట**




అచ్చంపేట నియోజకవర్గం లోని కొండనాగుల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం రైతుల సహకారం సిబ్బంది కృషితో ప్రగతి పదంలో పయనిస్తుందని సహకార సంఘం సీఈవో రాజా వర్ధన్ రెడ్డి తెలిపారు.గురువారం అచ్చంపేట ప్రతినిధితో రాజా వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయడంతో తమ సహకార సంఘంలో 1598 మంది రైతులు 10 కోట్ల వరకు రుణమాఫీ పొందినట్లు ఆయన చెప్పారు. రుణమాఫీ పొందిన రైతులకు మళ్లీ తిరిగి రుణాలు ఇచ్చేందుకు కార్యాలయంలో పని వేగవంతం చేశామన్నారు. సహకార పరపతి సంఘం సిబ్బంది సహకారంతో సంఘం చైర్మన్ జబ్బు నరసయ్య యాదవ్ సలహాలు సూచనలతో మాఫీ పొందిన ప్రతి రైతుకు తిరిగి రుణం ఇచ్చే ప్రక్రియ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. రుణమాఫీ పొందిన వెయ్యి మంది రైతులకు 7 కోట్లకు పైగా తిరిగి రుణాలు




ఇచ్చామన్నారు. మిగతా 598 మందికి వచ్చిన వారికి వచ్చినట్లుగా రుణాలు ప్రణాళికలు రూపొందించామన్నారు. రైతుల సహకారం వాళ్ళని కొండనాగుల వ్యవసాయ సహకార పరపతి సంఘం ప్రగతి పదంలో పయనిస్తుందన్నారు. సహకార సంఘం సిబ్బంది పాలకవర్గం సభ్యుల విలువైన సూచనలు సలహాలు సీఈఓ గా పరిగణలోకి తీసుకోవడంతోనే మా సొసైటీ కి ఉమ్మడి జిల్లాలోనే మంచి గుర్తింపు వచ్చిందన్నారు. రానున్న రోజుల్లో మా సొసైటీ రైతులకు మరింత విస్తృతమైన సేవలు అందించడానికి మా సిబ్బంది పాలకవర్గం ముందుంటుందన్నారు.

# ట్రైనీ కలెక్టర్ పాఠశాల సందర్శన



**మద్దూర్ ఆగస్టు 29:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రం లో నారాయణ పేట ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల మరియు గురుకుల పాఠశాలను సందర్శించడం జరిగింది. పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులతో ట్రైనీ కలెక్టర్ నేరుగా తమ సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు . బాలురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 830 మంది బాలబాలికల తో ప్రతి తరగతి మూడు సెక్షన్లో తెలుగు మరియు ఇంగ్లీష్ మాధ్యమాలలో తరగతుల నిర్వహణ జరుగుతుంది.విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని విద్యార్థులు చక్కగా ఉపాధ్యాయులు బోధించే పాఠాలు చదివి మంచి పౌరులుగా తయారు కావాలని విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటలలో పాల్గొని మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి అబ్దుల్ ఘని, సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీనివాస్ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సరిత లు పాల్గొన్నారు

# ఘనంగా తెలుగు భాష దినోత్సవం



**మద్దూర్ ఆగస్టు 29**

నేడు తెలుగు వ్యవహారిక బాషా పితమహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా మద్దూర్ మండలం రెనివట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు అక్షరాలు అయిన అ, ఆ అక్షరాలలో విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వీరయ్య మాట్లాడుతూ తెలుగు భాషకి వేల సంవత్సరాల చరిత్ర ఉంది అని తెలుగు భాష కు గిడుగు రామమూర్తి చేసిన సేవలకు గుర్తించి ఆయన జయంతి ని తెలుగుభాష దినోత్సవం జరుపుకుంటున్నాం అని ప్రపంచ భాషల్లో తెలుగు భాష తియ్యనైనది మరియు సులభంగా నేర్చుకునే బాషా అని మనం మన బాషా ను మరవరాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు వీరయ్య, ఉపాధ్యాయులు బాలరాజు, సతీష్,బ్రహ్మయ్య, సాయికుమార్,రాజేష్, రాజశేఖర్, నరసింహులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




రోటరీ జూబ్లీహిల్స్, మైనింగ్ మరియు ఇన్‌ఫ్రా లిమిటెడ్‌తో కలిసి ఈరోజు వెస్ట్ మారేడ్‌పల్లిలోని డాక్టర్ మునగా రామమోహనరావు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. ల్యాప్‌టాప్‌లు అందుకోవడం పట్ల విద్యార్థులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. అధ్యక్షులు బాలకోటిరెడ్డి విద్యార్థులను చైతన్య పరిచారు. డిజిటల్ వనరులు, ఆన్‌లైన్ లెర్నింగ్ మరియు అవసరమైన నైపుణ్యాలను పొందడం వల్ల ఈ ప్రాజెక్ట్ వారి విద్య మరియు భవిష్యత్తు అవకాశాలను గణనీయంగా ప్రభావితం చేస్తుందని ఆయన అన్నారు. మాతో చేరి, స్ఫూర్తిదాయకమైన మాటలతో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించినందుకు %ూా+% శాంతి ప్రియకు ధన్యవాదాలు. అలాగే ఈవెంట్‌ను సమన్వయం చేసిన %ాఅ% డాక్టర్ %వీ% రామమోహనరావు మరియు %ాఅ ఖ =% సురేష్ కుమార్, %ాఅ% నరేష్ %+, ాఅ% అభిషేక్, %ాఅ% శ్రీదేవి, %ాఅ% లక్ష్మి విసిరెడ్డి, %ాఅ% భార్గవి మరియు %ాఅ% చొక్కాలింగం వంటి వారికి ధన్యవాదాలు.

# కొప్పునూరు గ్రామంలో శునకాల స్వైర విహారం

## - భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు



**(చిన్నంబావి ఆగస్టు30)**

చిన్నంబావిమండలం లోని కొప్పునూరు గ్రామంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి కుక్కల దాడికి వృద్ధులు,పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు శునకాలు బైకులపై రాత్రిపూట వెళ్లే సందర్భాలలో వెంబడిస్తున్నాయి. అదేవిధంగా గ్రామస్థులు గ్రామంలో లో ఉన్న శ్రీ కృష్ణ దేవాలయానికి ఆవు ను వదిలారు ఆ ఆవు కు పుట్టిన దూడను కూడా కుక్కలు చంపేయడం జరిగింది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శి కుక్కలకు వ్యాక్సిన్లు వేయించి ప్రజలకు రక్షణ కల్పించవలసిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా జాతీయ క్రీడాల దినోత్సవం




**మద్దూర్ ఆగస్టు 29:**

మేజర్ ధ్యాన్చంద్ జన్మదినోత్సవ మైన జాతీయ క్రీడా దినోత్సవం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మద్దూరులో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ధ్యాన్చన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు కొండా కృష్ణమూర్తి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మేజర్ ధ్యాన్ చంద్ హాకీ క్రీడలో భారతదేశానికి చేసిన సేవలకు కొనియాడారు . అనంతరం పాఠశాల విద్యార్థులతో పురవీధులలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిడి వెంకటప్ప, ఉపాధ్యాయులు సరిత బాలాజీ రఘు యశ్వంత్ ,నాగేందర్, భీమయ్య ,సుధాకర్ బందప్ప తదితరులు పాల్గొన్నారు

# రెండు గుడ్ న్యూస్‌లు చెప్పిన రేవంత్

**హైదరాబాద్:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. తెలంగాణ ఇచ్చిన పార్టీ అయినా.. రెండు పర్యాయాలు ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్‌నే ప్రజలు గెలిపించారు. 2023 నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గద్దె దించి.. కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. డిసెంబర్‌లో రేవంత్‌రెడ్డి సారథ్యంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం హామీని నిలబెట్టుకున్నారు. తర్వాత రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేశారు. ఇంతలో లోక్‌సభ ఎన్నికలు రావడంతో హామీల అమలు నిలిచిపోయింది. ఎన్నికల తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి రైతుల పంట రుణాల మాఫీపై దృష్టిపెట్టారు. జూలై 18 నంచి ఆగస్టు 15 వరకు మూడు విడతల్లో రూ.2 లక్షల వరకు రుణాలు మాఫీ చేశారు. ఇప్పుడు రుణమాఫీ పూర్తి కావడంతో మరిన్ని హామీలపై రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టారు. తెలంగాణలో ప్రతీ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి చేస్తున్న నేపథ్యంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులకు కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించారు. తెలంగాణలో పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు జారీ కాలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డుల కోసం అర్హులు చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు ఆ హామీ అమలుపై దృష్టిపెట్టారు. ఇప్పటికే మంత్రి ఉత్తమ్ ఛైర్మన్‌గా కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సభ్యులు విధివిధానాలు ఖరారు చేసి ప్రభుత్వానికి వివరాలు అందించారు.కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారికి సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. సెప్టెంబర్ 17 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు వెల్లడించారు. సెప్టెంబర్‌లో 10 రోజుల పాటు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఇందు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులను సన్నద్ధం చేయాలని అధికారులను అదేశించారు. కార్యక్రమంలో భాగంగా రేషన్ కార్డు, హెల్త్ కార్డుల కోసం వివరాల సేకరిస్తామని తెలిపారు. పూర్తి హెల్త్ ప్రొఫైల్‌తో రాష్ట్రంలో ప్రతీ పౌరుడికి హెల్త్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. రేషన్ కార్డులు ఆరోగ్యశ్రీ కార్డులను వేర్వేరుగా అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. సీఎం రేషన్ కార్డులకు హెల్త్ కార్డుల విషయంలో కీలక ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. శిథిలావస్థకు చేరిన ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్‌కు తరలించాలని అధికారులను ఆదేశించారు. గోషామహల్‌లో నిర్మించతలపెట్టిన కొత్త ఉస్మానియా ఆస్పత్రిపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి ఇందుకు సంబంధించి భూ బదలాయింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి ఆర్కిటెక్స్‌తో డిజైన్‌లను రూపొందించాలని తెలిపారు. వచ్చే 50 ఏళ్లను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. భవిష్యత్ లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డిజైన్‌లు సిద్ధం చేయాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ కనెక్టివిటీ ఉండేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. గోషామహల్ సిటీ పోలీస్ అకాడమీకి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలన్నారు. ఉస్మానియా ఆస్పత్రి భవనం గోషామహల్ పోలీసు మైదానంలో నిర్మించనున్నట్లు ఈనెల మొదటి వారంలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనే సీఎం ప్రకటించారు.

# బఫర్ జోన్ అంటే ఏమిటీ...

**హైదరాబాద్:** హైదరాబాద్ లోని చెరువులు.. కుంటలు.. నాలాల్ని రక్షించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా ఏర్పటు చేసిన సంస్థ హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అండ్ ఎసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ). తెలంగాణలో ఇప్పుడు ఏ ఇద్దరు వ్యక్తులు కలిసినా హైడ్రా గురించే మాట్లాడుకుంటున్నారు. రెండు నెలలుగా హైడ్రా ఆక్రమణలను తొలగిస్తోంది. ఇప్పటి వరకు 43 ఎకరాలకు పైగా భూమిని రికవరీ చేసింది. కానీ, ప్రముఖ సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ కూల్చిన తర్వాతనే చాలా మందికి హైడ్రా అంటే తెలిసింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇమేజ్‌ను అమాంతం పెంచేలా చేసింది. ఇప్పటివరకు అధికారంలోకి ఎన్ని ప్రభుత్వాలు వచ్చినప్పటికీ.. వారెవరూ తీసుకోని సాహసోపేతమైన నిర్ణయాల్ని తీసుకుంటూ.. చర్యల్ని చేపట్టిన వైనం చూసినప్పుడు ఎవరో ఒకరు తెగించాలి.. మొత్తం సీన్‌ను మార్చేయాలన్న డైలాగ్ గుర్తుకు వస్తుంది. ఇప్పుడా బాధ్యతను రేవంత్ రెడ్డి తీసుకున్నారు. చెరువులు.. కుంటల భూముల్లో భారీ భవనాల్ని కట్టేసిన బడా బాబులకు షాకుల మీద షాకులు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో హైడ్రా పేరుతోపాటు.. ఎఫ్‌టీఎల్.. బఫర్ జోన్ అంటూ రెండు మాటలు పదే పదే వినిపిస్తున్నాయి. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ అంటే ఎమిటో చాలా మందికి ఇంకా అర్థం కావడం లేదు. ఇంతకూ ఎఫ్ టీఎల్ అంటే ఏమిటి? బఫర్ జోన్ అంటే ఏమిటి? రూల్ పుస్తకంలో వీటి గురించి ఏముంది? ఈ పరిధిలో ఉండే పట్టా భూమి ఉన్నప్పుడు ఏం చేయాలి? దీనికి నిబంధనలు ఏం చెబుతున్నాయి? అన్న ప్రశ్నలకు సమాధానాల్ని వెతికితే.. సంపూర్ణమైన అవగాహనకు వచ్చే వీలుంది.ఫుల్ ట్యాంక్ లెవల్‌ను ఎఫ్‌టీఎల్‌గా పేర్కొంటారు. అంటే.. చెరువు కట్ట ప్రాంతం. మరింత వివరంగా చెప్పాలంటే.. ఒకర చెరువు నిండు కుండలా ఉన్నప్పుడు.. నీళ్లు ఎక్కడి వరకు వెళుతాయో.. ఆ మొత్తం ప్రాంతాన్ని ఎఫ్‌టీఎల్‌గా పేర్కొంటారు. మిగిలిన చోట్ల ఎలా ఉన్నా.. హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాల్లో చెరువులను ఆనుకొని నిర్మించిన విల్లాలు.. ఇళ్లు.. ప్లాట్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. అలాంటి వారందరికీ ఇప్పుడు చుక్కలు కనిపించే పరిస్థితి. ఇలాంటి వాటి ఆస్తుల్ని కొనుగోలు చేసే ముందు.. నిర్మాణం ఎఫ్‌టీఎల్.. బఫర్ జోన్ పరిధిలో ఉంటే ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ ఆస్తుల్ని కొనకూడదు. ఎందుకుంటే.. ఏదో ఒక రోజు నెత్తి మీదకు తీసుకొచ్చేదే. ఈ మాటకు నిలువెత్తు నిదర్శనంగా సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్. దీని నిర్మాణం ఎఫ్‌టీఎల్.. బఫర్ జోన్.. మిగిలిన పట్టా ల్యాండ్‌లోనూ చేపట్టారు. ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖలు వారు.. ఎన్ కన్వెన్షన్ నిర్మాణాన్ని అక్రమం అన్న విషయాన్ని స్పష్టం చేశారు. దీంతో హైడ్రా ఎంట్రీ ఇచ్చేసి.. మొత్తం నిర్మాణాన్ని కూల్చేసింది. ఒకవేళ చెరువుకు సమీపంలో నిర్మాణాన్ని కడితూ నీటిపారుదల శాఖ నుంచి నోఅబ్జెక్షన్ పత్రం తీసుకోవాలి. అంతేకాదు.. సంబంధిత మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్.. జీహెచ్ఎంసీ నుంచి క్లియరెన్సు సర్టిఫికెట్ తీసుకోవాలి. ఈ మూడింటిలో ఏ ఒక్కటి లేకున్నా.. స్థలాన్ని స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంది. ఈ సందర్భంలో నిర్మాణాన్ని నిర్మించిన వారు కోర్టును ఆశ్రయించినా పెద్దగా ఫలితం ఉండదు.ఒక బఫర్ జోన్ అంటే.. నీటి పరివాహక ప్రాంతంగా చెప్పాలి. మరో విధంగా చెప్పాలంటే.. రెండు లేదంటే అంతకంటే ఎక్కువ నీటి వనరులు ఉన్న ప్రాంతాల్ని వేరే చేసే ప్రదేశాన్ని బఫర్ జోన్ అంటారు. అక్కడ లభించే నీటి వనరు లభ్యత ఆధారంగా బఫర్ జోన్ పరిధిని డిసైడ్ చేస్తారు. ఇవి కూడా ప్రదేశాలను బట్టి.. చెరువులకు అనుగుణంగా బఫర్ జోన్ పరిధిని నిర్ణయిస్తుంటారు. చెరువుల నుంచి పల్లపు ప్రాంతాలకు నీరు పారటం సహజంగా చోటు చేసుకునేది. దీన్నే అలుగుగా వ్యవహరిస్తుంటారు. చెరువులకు.. పొలాలకు మధ్య ఉన్న ప్రాంతాన్ని బఫర్ జోన్ అంటారు. ఉస్మాన్ సాగర్ కింద ఉన్న భూములన్నీ బఫర్ జోన్ కిందకే వస్తాయి. ఈ ప్రాంతంలో ఎలాంటి నిర్మాణాల్ని చేపట్టకూడదు. రూల్ బుక్‌లో పేర్కొన్న దాని ప్రకారం.. ఎఫ్‌టీఎల్ పరిధి నుంచి 30 మీటర్లు.. అంటే, వంద అడుగుల వరకు ఎలాంటి నిర్మాణాల్ని నిర్మించకూడదు. అయితే.. సదరు చెరువు 25 హెక్టార్లు అంతకు మించి విస్తీర్ణంలో ఉంటే 30 మీటర్ల మేరకు ఎలాంటి నిర్మాణం కట్టకూడదు. కావాలంటే.. బఫర్ జోన్ ప్రాంతంలో వ్యవసాయం చేసుకోవచ్చు.

# షాద్ నగర్ ఎలికట్ట చౌరస్తా వద్ద ప్రమాదం

**– ఆగి ఉన్న కంటైనర్ ను ఢీ కొట్టిన బైక్ – అక్కడికక్కడే మృతి చెందిన వాహనదారుడు**

**రంగారెడ్డి:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం ఎలికట్ట చౌరస్తా వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం ఆగి ఉన్న కంటైనర్ ను బైక్ ఢీ కొట్టినట్టగా, కంటైనర్ డ్రైవర్ పరారిఅయినట్టు తెలిపారు. ఆక్సిడెంట్ అయిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, బైక్ పై ఉన్న మహిళకు కాలు విరిగినట్టుగా సమాచారం అక్కడ వున్న కొందరు వ్యక్తులు 100 కు డయల్ చేయగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు కుమ్మరి మహేష్ మిఠాలాపూర్, చౌడాపూర్, కుల్కచర్ల వికారాబాద్ జిల్లా వాసిగా గుర్తించారు. విషయం తెలుసుకున్న ఎస్ సుశిల,కానిస్టేబుల్లు భూపాల్ రెడ్డి, జమీర్ లు ఘటన స్థలానికి చేరుకొని యాక్సిడెంట్ ఏ విదంగా అయిందో సమాచారం సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# పేద ప్రజలను పావులుగా వాడుకున్నారు

**సికింద్రాబాద్:** పేద ప్రజలను పావులుగా వాడుకొని అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారు కొంతమంది బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కన్నె ప్రకాష్ ఆరోపించారు. ఓల్డ్ బోయిన్ పల్లిలోని అస్మత్ పేట్ (బోయిని) చెరువు ప్రాంతంలో ఉన్న 400అక్రమ నిర్మాణాలకు హైడ్రా నోటీస్ ఇచ్చారు. అందులో హరిజన బస్తీ వాసులు 90మందికి కూడా నోటీసులు అందాయి. ఈ విషయం ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి వెళ్ళగా ఆ ప్రాంతాన్ని సందర్శించడానికి ఈ రోజు రానున్నట్లు నమాచారం ఇచ్చారు. బీఆర్ఎన్, బీజేపీ నాయకులు కలసి చెరువు కట్ట మీద మీటింగ్ పెట్టే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న కన్నె ప్రకాష్ అక్కడికి చేరుకొని హరిజన బస్తీ వాసులకు అండగా నిలిచారు.. ఏ నాయకుడు



వచ్చినా, అధికారులు వచ్చిన హరిజన భస్థిలోకి వచ్చే మాట్లాడాలని కోరారు. కొంతమంది బీజేపీ నాయకులే 8ఎకరాల చెరువు భూమిని ఆక్రమించిన వారికి లాభం చేకూర్చడానికి కట్ట మీద మీటింగ్ పెడుతున్నారని వెల్లడించారు.. ఈ పేద ప్రజలు 40ఏళ్లుగా ఇక్కడ నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు. వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ స్థలంలో పట్టాలివ్వలని డిమాండ్ చేశారు.. ఎంపీ ఈటల కూడా విషయం గ్రహించి పేద ప్రజల ఇళ్ల మధ్యలోకి వచ్చి చూడాలని కోరారు..

# కవిత బెయిల్... మూడు పార్టీల దాడులు..
# ఎదురుదాడులు

**హైదరాబాద్:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు పరస్పరం రాజకీయ విమర్శలు ఎక్కుపెట్టాయి. కవిత బెయిల్ రావడం వెనుక కారణం బీజేపీయే అని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతలు విమర్శిస్తుంటే, బెయిల్ రావడానికి కాంగ్రెస్ సాయం చేసిందని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎదురుదాడికి దిగుతోంది. గత ఎన్నికల ముందు నుండి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బీజేపీ– బీఆర్ఎస్ ల మధ్య లోపాయకారీ ఒప్పందాలున్నాయని ప్రచారం చేస్తూ వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతల ఇళ్లపై ఐటీ, ఈడీ దాడులు బీజేపీ, బీఆర్ఎస్ లు సంయుక్తంగా చేయించిన దాడులుగా కాంగ్రెస్ అభివర్ణించింది. బీఆర్ఎస్ కు మళ్లీ అధికారం కట్టబెట్టేందుకే బండి సంజయ్ ను అధ్యక్ష పదవి నుండి బీజేపీ అధినాయకత్వం తప్పించిందని ప్రచారం చేసింది. బీజేపీతో బంధం ఉన్నందుకే కవిత అరెస్ట్ కావడం లేదన్న ప్రచారం పెద్ద ఎత్తున చేపట్టింది. అయితే ఆ తర్వాత బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం, కాంగ్రెస్ అధికారంలోకి రావడం జరిగింది. ఈ తరుణంలో కూడా కవిత అరెస్ట్ కాకపోవడానికి బీజేపీతో ఉన్న బంధమే కారణమన్న విమర్శలు కాంగ్రెస్ నేతలు గుప్పించారు. మార్చి నెలలో కవితను లిక్కర్ కేసులో అరెస్ట్ చేయడం జరిగింది. ఆ తర్వాతి పరిణామాలు తెలిసిందే. గత కొద్ది రోజుల నుండి మాత్రం త్వరలోనే కవితకు బెయిల్ వస్తుందని ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకోవడానికే కేటీఆర్, హరీశ్ రావులు ఢిల్లీలో మకాం వేశారని హస్తం నేతలు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. త్వరలో బీఆర్ఎస్ బీజేపీలో విలీనం కానుందని ప్రచారం మొదలు పెట్టారు. దీన్ని ఇరువురు గులాబీ నేతలు ఖండించాల్సి వచ్చింది. కాంగ్రెస్ నేతలు చెప్పినట్లే బెయిల్ రావడంతో బీజేపీతో ఒప్పందం కుదరడంతోనే కవితకు బెయిల్ వచ్చిందని తాజాగా కాంగ్రెస్ ప్రచారం మొదలు పెట్టింది. 16 నెలలు జైల్లో ఉన్న మనీష్ సిసోడియాకు, ఇంకా జైల్లో ఉన్న కేజ్రీవాల్ కు రాని బెయిల్ కవితకు ఎలా వచ్చిందని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి తన ప్రశ్నల ద్వారా బీజేపీతో మైత్రి కుదిరిందన్న వార్తలు వాస్తవం అన్న రీతిలో అనుమానాలు రేకెత్తించేలా వ్యాఖ్యానించడం గమనార్హం. ఎంపీ ఎన్నికల్లో బీజేపీ సీట్లు పెరగడానికి బీఆర్ఎస్ త్యాగం చేసినందుకే కవిత బయటకు వచ్చిందని కవిత బెయిల్ వెనుక ఉన్న మతలబు ఇదేనంటూ రేవంత్ రెడ్డి సూత్రీకరించారు.కాంగ్రెస్ పార్టీ చేస్తోన్న విమర్శలను బీజేపీ సైతం దీటుగా సమాధానం ఇస్తోంది. లిక్కర్ కేసులో సుధీర్ఘ కాలం జైల్లో కవితను పెట్టింది మేం అయితే ఆమెకు బెయిల్ ఇప్పించింది కాంగ్రెస్ న్యాయవాదుల బృందమే అని కమలం నేతలు ఎదురుదాడికి దిగారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అయితే కవితకు బెయిల్ రావడం బీఆర్ఎస్ – కాంగ్రెస్ ల సంయుక్త విజయంగా అభివర్ణించారు. కవిత కేసు ను వాదించిన అడ్వకేట్ ను రాజ్యసభకు పంపడం అనే ఒప్పంద వల్లే కవితకు బెయిల్ సాకారమయిందని ఆరోపణ చేశారు. ఇలా కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై పరస్పర రాజకీయ యుద్ధానికి దిగడం తెలంగాణలో పొలిటికల్ హీట్ పెంచింది.తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కీలక రాజకీయపార్టీలుగా ఉన్నవి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు. అయితే ఎన్నికల ముందు బీఆర్ఎస్ ను దెబ్బకొట్టే రీతిలో రెండు పార్టీలు పని చేశాయి. సైద్ధాంతికంగా కలవకపోయినా ఒకే లక్ష్యంతో పని చేశాయి. బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ లు బీఆర్ఎస్ భుజం మీద తుపాకి పెట్టి ఒకరినొకరు దెబ్బకొట్టే రాజకీయాలు చేస్తున్నాయి. ఇందుకు కవిత బెయిల్ అంశాన్ని తమకు అనుకూలంగా మలుచుకుని రాజకీయ లబ్ధి పొందే రీతిలో వ్యూహాలు అమలు చేస్తున్నాయి. రాజకీయాల్లో ఓట్లు,సీట్లే ఆ పార్టీ బలాబలాలను నిర్దేశిస్తాయి కాబట్టి అయితే ఈ వ్యూహాత్మక పోరాటంలో ఏ పార్టీకి రాజకీయ లబ్ధి చేకూరుతుందో తెలియాలంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే.కవిత బెయిల్ విషయంలో రెండు పార్టీలు పరస్పర రాజకీయ విమర్శలు చేసుకుంటున్నా... మధ్యలో బీఆర్ఎస్ ను రాజకీయంగా డామేజ్ చేసే విషయంలో మాత్రం రెండు పార్టీలు కలిసి పని చేస్తున్నాయనే చెప్పాలి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ బీఆర్ఎస్ తిరిగి పుంజుకోకుండా ఉండేలా వ్యూహాత్మకంగా దెబ్బ తీసేందుకు బీజేపీతో మైత్రీ ఉందని విమర్శలు చేస్తున్నారని తెలుస్తోంది. ఇది ఎంత వరకు నిజమో కాలమే సమాధానం చెబుతుంది. ఈ ప్రచారం ద్వారా బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ, బీజేపీ వ్యతిరేక ఓటు బ్యాంకు బీఆర్ఎస్ నుండి బయటకు వచ్చి తమతో కలిసేలా చేయాలన్న ఆలోచన ఈ ప్రచారం వెనుక దాగి ఉందనడంలో సందేహం లేదు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఉనికి లేకుండా చేస్తే ఆ పార్టీ మరింత బలహీనపడి కనుమరుగు అవుతుందన్నఆలోచనలో హస్తం నేతలు ఉన్నారు. ఐదేళ్ల పాటు అధికారంలో లేకుండా పార్టీని నడపడం సాధ్యం కాని పని అని ఈ విషయంలో కేసీఆర్ ను దెబ్బకొడితే ఆ పార్టీ పునాదులు



కదులుతాయన్న వ్యూహంతో రేవంత్ రెడ్డి ఈ తరహా ప్రచారంతో సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇక బీజేపీ వైపు నుంచి చూస్తే ఎప్పటి నుండో దక్షిణాదిన పార్టీని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ఉన్న కమలం నేతలకు తెలంగాణలో ఇప్పుడు ఉన్న రాజకీయ వాతావరణం మంచి అనుకూలంగా ఉన్నట్లు భావిస్తున్నారు. అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు బీజేపీలో మరింత ఆశలు రేపాయనడంలో సందేహం లేదు. బీఆర్ఎస్ కు మద్ధతిచ్చే వర్గాలను తమ వైపు తిప్పుకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా కాంగ్రెస్, బీఆర్ఎస్ లను దెబ్బకొట్టేందుకు, ఆ తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పీఠం ఎక్కేందుకు మార్గం సుగమం అవుతుందన్న యోచనలో బీజేపీ వర్గాలు ఉన్నాయి. ఈ కారణంతో బీఆర్ఎస్ ను ఎంత బలహీనం చేస్తే ఆ స్థానంలో కమలం పార్టీ తో భర్తీ చేద్దామన్న వ్యూహం వారిది.అయితే కాంగ్రెస్, బీజేపీ పార్టీల వ్యూహాలు తెలిసినా. పదేళ్ల పాటు ఒంటి చేత్తో తెలంగాణ రాజకీయాలను శాసించిన బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కు మౌనంగా ఉండటం తప్ప ఇప్పటికిప్పుడు చేసేదేం లేని పరిస్థితి నెలకొంది. తన కుమార్తె కవితకు బెయిల్ రావడం వ్యక్తిగతంగాను, రాజకీయంగాను కేసీఆర్ కు కొంత ఊరటనిచ్చే విషయం. పార్టీ పరంగా చూస్తే వచ్చే ఎన్నికల నాటి వరకు తన పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోవడం తన ముందు ఉన్న పెద్ద టాస్క్. ప్రస్తుతం తనతో పాటు ఉన్న ఎమ్మెల్యేలను కాపాడుకోవడానికి కేసీఆర్ ఏం చేస్తారన్నది వేచి చూడాలి. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై టెక్నికల్ గా అనర్హత వేటు పడేలా న్యాయస్థానాల ద్వారా విజయం సాధిస్తారా లేదా అన్నది చూడాలి. ఇక మరో పెద్ద టాస్క్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు. ఇందు కోసం కేసీఆర్ ఏం చేస్తారు అన్నది మరో ప్రశ్న. పార్టీ పటిష్టతకు, పార్టీ కమిటీల నిర్మాణం, పార్టీ బాధ్యతల పంపిణీ వంటి అంశాలు ప్రాధాన్యమైనవే. ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు పార్టీని అంటిపెట్టుకునేలా వారికి ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారో అన్నది కూడా కేసీఆర్ ముందున్న సమస్యలే. వచ్చే ఎన్నికల నాటికి పార్టీ బలోపేతం అయ్యేలా ఎలాంటి రోడ్ మ్యాప్ తయారు చేస్తారు.అటు బీజేపీ– ఇటు కాంగ్రెస్ పార్టీల వ్యూహాలను ఎదుర్కొని రాష్ట్రంలో మరో దఫా చక్రం తిప్పుతారా లేదా అన్నది కూడా బీఆర్ఎస్ చీఫ్ ముందున్న ప్రశ్నలే. అన్ని చక్కగా కుదిరినప్పుడు ఏ సమస్య అయినా సులువుగానే పరిష్కారం అవుతుంది. రాజకీయ వాతావరణం తమకు అనుకూలంగా లేనప్పుడే పార్టీ అధినాయకుడు ఆ వాతవరణం తమకు ఏలా అనుకూలంగా మార్చుకుంటారు అన్నదే.. నాయకుడి సంబంధించిన నాయకత్వ లక్షణాలను బయపెడుతోంది. ఉద్యమ రాజకీయాలతో పాటు, అధికార పీఠంలో పదేళ్లు ఉన్న కేసీఆర్ కు ఇవేమి తెలియనవి కావు. ఇక రానున్న రోజుల్లో ఎలాంటి నిర్ణయాలతో కేసీఆర్ ముందుకు సాగుతారో చూడాల్సిందే.

# మీర్ పేటలో హైడ్రా రంగనాథ్ పర్యటన

**హైదరాబాద్:** హైడ్రా కమీషనర్ ఏవీ రంగనాథ్ గురువారం మీర్ పేటలో పర్యటించారు. మీర్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కబ్జాకు గురైన మూడు చెరువులను స్థానికులు, అధికారులతో పరిశీలించారు. కబ్జాలకు పాల్పడి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు జారీ చేసిన తరువాత కూల్చివేతలు ఉంటాయి అని అధికారులు తెలిపారు. ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లలో నిర్మాణాలను పరిశీలించారు చెరువుల్లో ఫంక్షన్ హాల్ షాపింగ్ కాంప్లెక్స్ లను పరిశీలించారు. మీర్పేట్ లో మూడు చెరువులు సంధ చెరువు మంత్రాల చెరువు పెద్ద చెరువు ఈ మూడు యొక్క గొలుసుకట్టు చెరువు లను పూర్తిగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. అధికారులను పూర్తిగా చెరువుల యొక్క ఆక్రమాలపై నివేదిక తయారు చేయాలని తెలిపారు. బాలాపూర్ ఎమ్మార్వో, ఆర్ ఐలను పూర్తి వివరాలు అడిగారు.

గతంలో కబ్జాలో ఉన్నవారికి ఎవరికైనా నోటీసులు ఇచ్చారు అని ఆరా తీశారు. గతంలో కబ్జా చేసిన వాటిని ఎంతవరకు డీమాలేషన్ చేశారని వాటిపైన పూర్తిగా నివేదిక తయారు చేయాలని బాలాపూర్ ఎమ్మార్వోకు ఆదేశించారు.

